ప్రజాశక్తి
శుక్రవారం 29 ఆగస్టు 2025 5 అనంతపురం

త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలి : జేసీ

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో రెవెన్యూ సెక్టార్, వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, తదితర అంశాలపై ఆర్డీవోలు, కెఆర్ఆర్‌సి ఎస్డీసీ, తహశీల్దార్లు, సర్వే ఎడి, మండల సర్వేయర్లు, ఆర్ఎస్‌డిటిలు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్.హెచ్544డి, ఎన్.హెచ్47, ఎన్. హెచ్42, ఎన్.హెచ్155, తదితర ప్రాజెక్టులకు భూసేకరణ, భూబదలాయింపునకు సంబంధించిన ప్రక్రియలు వేగంగా చేపట్టాలన్నారు. రెవెన్యూ సమస్యలను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఏపీ సేవా, మీసేవా సేవలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి సంబంధించిన భూ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్ఒ రామకృష్ణారెడ్డి,కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్డీవోలు, కెఆర్ఆర్సి ఎస్డిసి, తహశీల్దార్లు, సర్వే ఎడి, మండల సర్వేయర్లు, ఆర్ఎస్డిటిలు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తున్న 'నకిలీ'లు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అన్నదాతకు నకిలీల బెడద తప్పడం లేదు. ప్రధానంగా పురుగు మందులు, విత్తనాల విషయంలో ఈ నకిలీలు అధికంగా ఉంటున్నాయి. ప్రధాన కంపెనీల పేరు మీదనే నకిలీవి మార్కెట్‌లోకి వస్తున్నాయి. సామాన్యులు ఏ మాత్రం గుర్తుపట్టలేని విధంగా బార్ కోడ్‌లను సైతం కాపీ కొట్టివస్తున్నాయి. వీటిని పురుగు మందుల విక్రేతలు రైతులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల తనిఖీల్లోనూ ఇవి తేట తెల్లమైన విషయం తెలిసిందే.

బేయర్‌కు డూప్లికేట్

పురుగుల మందుల కంపెనీల్లో ప్రధానమైన వాటిల్లో బేయర్ ఒకటి, ఉద్యావన పంటలకు ఎక్కువగా ఈ కంపెనీలే మందులనే వాడుతారు. ఈ కంపెనీకి చెందిన మందు ఒకటి డూప్లికేట్ తయారైన అనంతపురం నగరంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని సంజీవరాయ పురుగుల మందుల దుకాణానికి వచ్చింది. అదే రకంగా మరో దుకాణంలోనూ ఇదే రకంగా నకిలీలు వచ్చాయి. సమాచారం అందటంతో

ప్రధాన కంపెనీలవే నకిలీలు

వ్యవసాయాధికారులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. అదే రోజు యాడికి మండలంలోనూ నకిలీ విత్తనాలు, పురుగుల మందులు పట్టుబడ్డాయి. ఇలా ప్రధాన కంపెనీలవే నకిలీలుండగా, మరికొన్ని చోట్ల విత్తనాలు కూడా నకిలీవి బయటపడుతున్నాయి. వీటిని వేసి రైతులు నష్టపోతున్నారు. పంటనష్టపోయినా రైతులకు పరిహారం అందించే విషయంలో చర్యలుండటం లేదు.

వరుస తనిఖీల్లోనూ వెలుగులోకి

ఎరువుల కొరత నెలకొన్న నేపథ్యంలో జిల్లాలోని పురుగుల మందులు, ఎరువుల దుకాణాల్లో వ్యవసాయాధికారులు, విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు వరుసగా తనిఖీలు నిర్వహిస్తున్నారు ఈ తనిఖీల్లోనూ కొన్ని లోటుపాట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ-పాస్ ద్వారా ఎరువులు పంపిణీ చేసినప్పటికీ కొన్ని చోట్ల స్టాకుల్లో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. ఇక నకిలీ, నిషేధిత పురుగు మందులు, విత్తనాలు కూడా అక్కడక్కడ బయటపడుతున్నాయి. వాటిపైనా అధికారులు చర్యలకు ఉపక్రమిస్తున్నారు.

నకిలీలపై చర్యలు తీసుకోవాలి

ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టపోతుంటే మరోవైపు నకిలీ పురుగు, విత్తనాలతోనూ మరింతగా నష్టపోతున్నారు. ఇటు వంటివి జరగకుండా ఉండాలంటే సీజన్ ఆరంభంలోనే వ్యవసాయాధికారులు, విజిలెన్సు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలి. నకిలీలు అమ్మే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి. అదే విధంగా నకిలీలతో నష్టపోతున్న రైతులకు పరిహారం ఇప్పించాలి.

చంద్రశేఖర్‌రెడ్డి,
ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి

డ్రయినేజీపై అక్రమ కట్టడాలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో డ్రయినేజీలపై అక్రమ కట్టడాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ. 9 కోట్ల అభివృద్ధి సంకల్పానికి తూట్లు పడుతున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మిస్తున్న డ్రయినేజీ పనులు నాణ్యతకు ఆటంకంగా మారుతున్నాయి. మురుగుకాలువలు నిర్మించగానే దాని పై ఇష్టారాజ్యంగా మెట్లు వేసుకుంటూ అంతా మాఇష్టామనే తరహాలో భవన యజమానులు వ్యవహరిస్తుండడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రూ.9కోట్లతో అభివృద్ధి పనులు : మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ప్లాన్‌వర్క్‌కింద రూ.9కోట్లతో రెండు పనులను టెండర్ల ద్వారా ఆర్అండ్‌బి శాఖ చేపడుతోంది. ఇందులో టీసర్కిల్ నుంచి కంబదూరు బైపాస్ కేజీబీవీ వరకు సీసీరోడ్డు నిర్మాణం, డివైడర్ల ఏర్పాటు, అండర్ డ్రయినేజీ, పాతబస్టాండ్ సమీపంలో కల్వర్టు పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. పనులు సత్వరమే పూర్తి చేయడానికి ఆర్అండ్‌బీ, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులకు స్థానిక ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దీంతో ఆయాశాఖ అధికారులు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లతో అభివృద్ధి పనులు పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. రూ.4.50కోట్లతో టీసర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు అండర్‌డ్రయినేజీ, సీసీరోడ్లు, కల్వర్టు పనులు, మరో రూ.4.50కోట్లతో వాల్మీకి సర్కిల్ నుంచి కంబదూరు రోడ్డులోని కేజీబీవీ వరకు ఇవే పనులనే చేపడుతున్నారు. రూ.9కోట్లను రెండు వర్కులుగా విభజించి పనులు ప్రారంభించారు. ఇందులో మొదటి పనులకు సంబంధించి సుమారు 70శాతం పైగానే పూర్తి అయ్యాయి. రెండవ వర్కుకు సంబంధించిన అభివృద్ధి పనులు ఇప్పుడిప్పుడే మొదలయ్యాయి.

డ్రయినేజీపైనే మెట్లు : టీసర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు ఎంతో నాణ్యతగా చేపట్టిన డ్రేనేజీపైనే భవన యజమానులు ఇష్టారాజ్యంగా మెట్లు నిర్మించుకున్నారు. దీంతో పనుల నాణ్యత కనుమరుగైంది.కొన్నిచోట్ల డ్రయినేజీ ఉన్నట్లు కూడా కనిపించకుండా మెట్లు ఏర్పాటు చేసుకున్నారు.

రూ.9కోట్ల అభివృద్ధి సంకల్పానికి తూట్లు

మురుగుకాలువ నిర్మాణంపై నిర్మిస్తున్న మెట్లు

దీంతో పాదాచారులు భవిష్యత్తులో డ్రయినేజీ ఫుట్‌పాత్‌పై నడవడానికి కూడా వీలులేకుండా పోయింది. రోడ్డుకిరువైపులా నిర్మించిన సుమారు రెండు కిలోమీటర్లు డ్రయినేజీపై మెట్లు ఏర్పాటు చేయడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వీటిని నియంత్రించాల్సిన మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కోట్లాది రూపాయాలు ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు తూట్లు పొడిచేలా భవన యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి.

పాదాచారులకు ఆటంకం

కోట్లాది రూపాయాలతో డ్రయినేజీ నిర్మించినా ఫలితం లేకుండా పోతోంది. భవన యజమానుల స్వార్థంతో డ్రయినేజీ పనులు అస్తవ్యస్తంగా కనిపిస్తున్నాయి. డ్రయినేజీ ఫుట్‌పాత్‌లపై పాదాచారులు నడవడానికి కూడా వీలులేకుండా మెట్లు నిర్మించుకున్నారు. మున్సిపల్, అర్అండ్‌వి అధికారులు స్పందించి డ్రయినేజీపై నిర్మించిన మెట్లను వెంటనే తొలగించాలి.

అచ్చుత్ ప్రసాద్,
సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

మెట్లు తొలగిస్తాం

ప్రజలకు ఉపయోగ కరంగా ఉండాలని అభివృద్ధి పనులు చేపట్టాం. మున్సిపాలిటీలో డ్రయినేజీ వ్యవస్థను చక్కదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే తోడ్పాటు అందిస్తున్నారు. టీసర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు పూర్తి అయిన డ్రయినేజీపై భవన యజమానులు ఇష్టారాజ్యంగా వేసుకున్న మెట్లను తొలగిస్తాం. ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంతో పాటు మాస్టర్‌ప్లాన్ ప్రజాభిప్రాయ సేకరణలో కూడా డ్రయినేజీపై మెట్ల నిర్మాణాలు విషయంలో ఫిర్యాదు అందాయి. భవన యాజమానులకు నోటీసులు అందజేసి మెట్లు తొలగిస్తాం.

వంశీకృష్ణభార్గవ్,
మున్సిపల్ కమిషనర్

అవయవదానంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-యల్లనూరు

నేత్ర, అవయవదానం చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు చేసిన వారం అవుతామని రైతుసంఘం జిల్లా నాయకులు అన్నారు. రైతు సంఘం నాయకుడు జి.రామకృష్ణారెడ్డి సంస్మరణ సభను గురువారం మండల పరిధిలోని వెన్నపూసపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అన్నిదానాల్లో కెల్ల అవయవదానం గొప్పదన్నారు. మన కళ్లను వేరొకరికి దానం చేసి జీవితాన్ని నిలపడం గొప్ప ఆలోచన అన్నారు. ఇకపోతే దివంగత రామకృష్ణారెడ్డి రైతుసంఘం తరపున రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన బాటలోనే కుమారులు రాజారామిరెడ్డి, సత్యంరెడ్డి నడవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప, రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, రమేష్, సిపిఎం మండల కార్యదర్శి పల్లవోను రమణ, అవయవ నేత్ర రక్తదాన ప్రోత్సాహికులు సృజనా, సేను, ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రన్న, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి జి.రాజారామిరెడ్డి పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో వక్తలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టర్

బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో బాల్య వివాహాల నివారణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రతిరోజు ఒక అంశానికి సంబంధించి ప్రతి శాఖ నుంచి విజయగాథని నాలుగు లైన్లుగా పొందుపరిచి దానికి సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసే విధంగా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ కూడా ఐగాట్ యాప్ ను వినియోగించి అందులో బాల్య వివాహాలకి సంబంధించి శిక్షణలు ఏమైనా ఉంటే షేర్ చేసుకోవాలని తెలిపారు. డిఆర్‌డిఎ, మెప్మా, లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా కిషోరి బాలికలకు ఎలాంటి పథకాలు ఉన్నాయో తెలియజేస్తూ ఏడు రోజులలో ఇందుకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని, వాటిని జిల్లాలో అందరికీ ఉపయోగపడేలాగా వినియోగించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ రెండు వారాలలోపు బాల్యవివాహాల నిషేధంపై వాల్ పెయింటింగ్స్ వేయడం పూర్తి చేసి నివేదిక అందించాలని జడ్పీ సీఈవోను ఆదేశించారు.. వచ్చే సమావేశంలో డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ జువెనైల్ జస్టిస్ బోర్డు గురించి ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.నాగమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి సూచికను వివరించారు. ఈ సమావేశంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జడ్పీ సీఈవో శివశంకర్, డివిఇఒ వెంకట రమణ నాయక్, మెప్మా పీడీ విశ్వజ్యోతి, డిపిఒ నాగరాజునాయుడు తదితరులతో పాటు ఆయాశాఖల అధికారులు, ఆర్డీటీ ఎన్జీవో, జన శిక్షణ సంస్థ, కాజీలు, పాస్టర్లు, పురోహితులు, డిసిపియు, చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు పాల్గొన్నారు.

జోనల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాగరాజు

ఆర్టీసీ జోనల్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన కడప జోనల్ కార్యాలయాన్ని జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు సతీసమేతంగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సూపర్ సిక్స్‌లో భాగంగా అమలు చేసిన 'స్త్రీ శక్తి పథకం' సూపర్ హిట్ అయిందన్నారు. ఈ పథకానికి ప్రజలతోపాటు ఆర్టీసీ సిబ్బందితో మంచి స్పందన వస్తోందన్నారు. కాగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి గోపాల్‌రెడ్డి, డిప్యూటీ సిపిఎం గజలక్ష్మి, డిప్యూటీ సిఒ పివి రమణారెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ధనలక్ష్మి, ఇన్‌ఛార్జి విజిలెన్స్, సెక్యూరిటీ ఆఫీసర్ ధర్మతేజ, సెక్యూరిటీ సబ్ ఇన్స్‌పెక్టర్ సలాం, డిప్యూటీ సిటిఎం ప్రశాంతి, డిపో మేనేజరు ఢిల్లేశ్వరరాలు, తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు ఐదు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మూడు గంటల సమయానికి కేవలం ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి నామినేషన్ దాఖలు అయ్యాయి.కార్పొరేటర్లు మల్లికార్జున, జయలలిత, లావణ్య, దేవి, రామాంజమ్మ దాఖలు చేశారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన తర్వాత వారు ఎన్నిక అయినట్లు ప్రకటించే అవకాశం ఉంది.

అనంతపురంలోని టవర్‌క్లాక్ వద్ద విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించి నిరసన తెలుపుతున్న వామపక్షాల నాయకులు

మరో ఉద్యమమే..

2000వ సంవత్సరం ఆగస్టు 28వతేదీ హైదరాబాద్‌లో నిర్వహించిన విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారికి జిల్లావ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం నివాళులర్పించారు. ఇందులో భాగంగా అమరవీరులు లాల్‌స్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలను వెంటనే రద్దు చేయాల్సిందేనని లేనిపక్షంలో విద్యుత్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని వామపక్షాల నాయకులు హెచ్చరించారు. అనంతరం విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

నిమజ్జన ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి-గుత్తి

మండల వ్యాప్తంగా శుక్రవారం జరిగే వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసే ప్రాంతాలను డీఎస్పీ శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని సూరసింగనపల్లి చెరువు, మండలంలోని తురకపల్లి గ్రామ శివారులో ఉన్న నీటికుంటలు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఘాట్లను తహశీల్దార్ జి.పుణ్యవతి, మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా, సీఐ బి.వెంకటేశ్వర్లు, ఎస్సై కె.సురేష్‌తో కలిసి పరిశీలించారు. ముందుగా పట్టణంలోని మెయిన్ బజార్ లో ఉన్న పురాతన వినాయకుని దేవాలయంలో అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను డిఎస్పీ శ్రీనివాసులు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ ఎస్సై గౌతమ్, మున్సిపాలిటీ డిఇఇ హేమచంద్ర, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై గుత్తిలో అధికారులతో చర్చిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని మొలకల్మూరు రోడ్డులో ఉన్న నాన్‌చెరువులో చేపట్టిన వినాయక నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ దివాకర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. నాన్‌చెరువులో జెసిబి ద్వారా చేస్తున్న పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయం లో లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ నరసింహులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆపన్నులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే సురేంద్రబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అపన్నులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రజావేదిక వద్ద పలువురికి మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడాతూ పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపుతోందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీతో పాటు వివిధ పద్దతుల్లో వైద్యసహాయం అందిస్తున్నామన్నారు. ఉచిత వైద్యమే కాకుండా ప్రత్యేక పరిస్థితుల్లో వైద్యం చేయించుకున్న అపన్నులకు కూడా సీఎం సహాయ నిధికింద అండగా నిలుస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే 30 మంది వైద్యం కోసం ఖర్చుచేసిన వారికి సుమారు రూ.32.80 లక్షలు సీఎం సహాయనిధికింద చెక్కులు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మాజీ జెడ్పీటీసీ రామ్మోహన్‌చౌదరి, యార్డ్ వైస్ ఛైర్మన్ కోనంకి రాజశేఖర్, టీడీపీ నాయకులు వెంకటేశులు, వెంకటేశులు, శర్మస్, రామరాజు, నగేష్, షామీర్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం : కలెక్టర్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన పింఛన్లు పంపిణీ చేసేందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల పంపిణీకి సంబంధించిన, సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్‌డిఎ పీడీ శైలజ, ఎల్‌డిఎం, జడ్పి సిఇఒ, డిఎస్ఒ, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఎపిఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పింఛన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీకి సన్నద్ధతపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించాలన్నారు.

వైసిపి కుట్రను వికలాంగులు నమ్మొద్దు

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-శింగనమల

వైసిపి రాజకీయ కుట్రను దివ్యాంగులు నమ్మొద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని సూచించారు. అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపిడిఒలతో దివ్యాంగుల వృద్ధాప్య పింఛన్లపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనర్హుల పింఛన్లు తొలగించేందుకు ప్రభుత్వం వికలాంగుల పింఛన్లపై సర్వే చేపడితే వైసిపి నాయకులు రాజకీయాల కోసం కుట్రలు చేస్తున్నారన్నారు. వారి అబద్ధపు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. వారంరోజులుగా రోజూ దివ్యాంగులను మభ్యపెట్టి, ప్రభుత్వ కార్యాలయాల వద్దకు తీసుకెళ్లి రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం తగదన్నారు. దివ్యాంగులు ఈ కుట్రలను నమ్మరాదని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైసిపి నాయకుల అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. కావున నియోజవకర్గంలోని ఎంపిడిఒలు దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఎంపిడిఒ భాస్కర్, ఆరు మండలాలు, ఎంపిడిఒలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రీసర్వే పనులు వేగవంతం : జేసీ

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

రీసర్వే పనులు వేగవంతంగా, పారదర్శకంగా, నిర్ణీత సమయంలో చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం రీసర్వే కార్యక్రమంలో భాగంగా అనంతపురం మండలం మనీలా గ్రామంలో గ్రామ సరిహద్దు రాయిని జెసి పరిశీలించారు. ఇందులోభాగంగా సర్వే ఏ విధంగా జరుగుతుందో పరిశీలించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ రీసర్వేకి సంబంధించి గ్రామ సర్వే టీమ్ లు ప్రతిరోజు సర్వే సంబంధిత పనులకు హాజరు కావాలని, లేనిచో సంబంధిత అధికారులపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, తహశీల్దార్ మోహన్ రావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఉప్పరపల్లి గ్రామం సర్వే నెంబర్ 19-8 లోని 2.50 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం కార్యాలయ భవనం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదించిన భూమిని జేసీ పరిశీలించారు.

గుత్తిలో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో..

మరో ఉద్యమం

విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాల్సిందే..
స్మార్ట్‌మీటర్ల బిగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-అనంతపురం

విద్యుత్ సంస్కరణలను వెంటనే రద్దు చేయాల్సిందేనని లేనిపక్షంలో విద్యుత్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని వామపక్షాల నాయకులు హెచ్చరించారు. 2000వ సంవత్సరం ఆగస్టు 28వతేదీ నిర్వహించిన విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారికి గురువారం వామపక్షాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఇందులో భాగంగా అనంతపురంలోని టవర్‌క్లాక్ వద్ద చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, వామపక్ష నాయకులు నాగరాజు, చంద్రశేఖర్, రఘు మాట్లాడుతూ 25ఏళ్ల కిందట నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ కేంద్రంగా జరిగిన విద్యుత్ ఉద్యమంలో ముగ్గురి ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఇటీవల గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తామని నమ్మబలికిన తండ్రీ కొడుకులు చంద్రబాబు, లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవే సంస్కరణలను అమలు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికే ప్రజలపై రూ.15400 కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపారని, మరో రూ.12 వేల కోట్ల భారం పెట్టబోతున్నారన్నారు. ఆయా భారాలపై ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా తీసుకొస్తున్న స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో అమరులైన విద్యుత్ ఉద్యమకారుల స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు మల్లికార్జున, రాజారెడ్డి, శ్రీరాములు, టి.నారాయణస్వామి, పద్మావతి, నాగేంద్రకుమార్, లింగమయ్య, రమణ, రాజేష్, కుళ్లాయిస్వామి, రమేష్, కృష్ణుడు, రామకృష్ణ, నరేష్, ఆనంద్, అల్లీపీరా, జయలక్ష్మి, ఎల్లుట్ల నారాయణస్వామి, ధనుంజయ, జానకి, మున్నా, సుందరరాజు, మంజునాథ్, సమీర్, నాని, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : విద్యుత్ పోరాట అమరవీరులకు సిపిఎం ఆధ్వర్యంలో గుత్తిలో గురువారం నివాళులర్పించారు. ఇందులో భాగంగా పట్టణంలోని గాంధీ కూడలిలో విద్యుత్ పోరాటంలో అమరవీరులైన లాల్‌స్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల మాట్లాడుతూ 2000లో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో హైదరాబాదులోని బషీర్‌బాగ్‌లో చేపట్టిన ప్రదర్శనలో ముగ్గురు పోలీసుల తూటాలకు బలయ్యారన్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు బి.రామకష్ణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, చందు, ప్రశాంత్, సిపిఎం నాయకులు రంగస్వామి, జయమ్మ,సావిత్రి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : విద్యుత్ పోరాటంలో అమరులైన వారి త్యాగాలు మరవలేనివని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి అన్నారు. గురువారం కూడేరు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సీనప్ప, సిఐటియు నాయకులు రామాంజనేయులు నాయక్, కౌలు రైతుసంఘం నాయకులు సుంకన్న, గంగన్న, వ్యకాసం నాయకులు రామాంజనేయులు, పరశు రాముడు, సిపిఎం కుడేరు మండల నాయకులు వెంకటేశులు, రాధాకృష్ణ, మేకల పెద్దన్న, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, హనుమంతురెడ్డి, పెద్దపప్పూరు మండల కార్యదర్శి కుళ్లాయప్ప, నాయకులు నాగరాజు, రామ్మోహన్, పూసల సంఘం నాయకులు రమణ, ఓబులేష్, రాముడు, భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, నాగేంద్ర, రమణ, అబ్రహం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలోని కడవకల్లు గ్రామంలో వామపక్ష నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఇందులో భాగంగా కార్యకర్తలు, ప్రజలతో సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు పెద్దయ్య, సూరి విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలు, శివారెడ్డి, గౌడ్, నడిపి నారాయణ, పెద్దయ్య, నారాయణ, పెద్దయ్య, భూషణం, భాస్కర్‌రెడ్డి, పెద్దోడు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల పరిధిలోని కురుగానపల్లి గ్రామంలో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు సాకే. గంగాధర్, చేపల రామాంజి, పెద్దపెద్దయ్య, నారాయణప్ప, శీనా, నారాయణ, గోపాలకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లులో ప్రతిజ్ఞ చేస్తున్న సిపిఎం నాయకులు

గుంతకల్లు : పాతికేళ్ల క్రితం విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా హైదరాబాద్ (బషీర్ బాగ్)లో ప్రదర్శన చేసి పోలీసులు జరిపిన కాల్పుల్లో అశువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. ఇందులో భాగంగా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డిఇఇ నాగేంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, షాషా, బాషా, రామునాయక్, ఉలిగప్ప, తిమ్మప్ప, ఈరన్న, వీరేష్, రాము, డానియల్, జాషువా, జిఎన్ మోహన్, రాజు, మక్బూల్, మంజు, శీనానాయక్, అమృతాబాయి, లక్ష్మి, నాగమ్మ, కరెంట్, హమాలీలు పాల్గొన్నారు.

పామిడి : విద్యుత్ అమరవీరులకు సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక విద్యుత్ కార్యాలయంలోని సబ్‌స్టేషన్ వద్ద నివాళులర్పించారు. ఇందులో భాగంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం విద్యుత్ సంస్కరణలను ఆపాలని విద్యుత్ కార్యాలయ సిబ్బంది నర్సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, మండల కార్యదర్శి మల్లేష్, నాయకులు ముత్యాలు, షాషావలి, లక్ష్మణ్ కుమార్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.అరుణ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-అనంతపురం

డాక్టర్ అరుణకు పండ్లు అందజేస్తున్న నల్లాని రాజేశ్వరి

స్నేహలత ఆసుపత్రుల అధినేత, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బి.అరుణ సేవలు ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వ 'రాజ్యమహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ నల్లాని రాజేశ్వరి అన్నారు. గరంలో మూడు దశాబ్ధాలకుపైగా సేవలందిస్తున్న అరుణను గురువారం అనంతపురంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నల్లాని మాట్లాడుతూ స్నేహలత ఆసుపత్రిలో పుట్టిన తన కుమార్తె డాక్టర్ గొర్తి నిఖిత, ఇదే ఆసుపత్రిలో కొంతకాలం వైద్యురాలిగా పని చేయడం గర్వకారణమన్నారు. వైద్య నిపుణురాలిగా సామాజిక బాధ్యతతో సేవలందిస్తూ డాక్టర్ అరుణ ఎందరికో స్ఫూర్తిదాతగా నిలిచారని కొనియాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రోగులను రక్షించడంలో మానవతా దక్పథంతో సేవలు అందించడంలో వారి కృషి ప్రశంసించదగిందన్నారు

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ కన్వీనర్‌పై ఆర్‌డిఓ సీరియస్

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

సమావేశంలో పాల్గొన్న అధికారులు

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ ఇన్‌ఛార్జి ఎంపిడిఓ నాగభూషణం నిర్లక్ష్యంపై ఆర్‌డిఓ శ్రీనివాస్ తీవ్రంగా మందలించారు. సమావేశానికి సంబంధించిన సమాచారం అధికారులకు సమాచారం ఇవ్వకపోవడంతో పలు డిపార్ట్మెంట్ అధికారులు హాజరు కాలేదు. ఈ సందర్భంగా కమిటీ మెంబర్ జెవివి నాయకుడు హరిప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై స్నేహ పూర్వకంగా వ్యవహరించాల్సిన పోలీసులు తప్పుడు కేసులు పెట్టడంతో పాటు, దాడులు కూడా పాల్పడుతున్నాడం హేయమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తండాల్లో ప్రజలు దశాబ్ధాలుగా సారా చేసుకోవడం వృత్తిగా వస్తున్న విషయం తెలిసిందే. అయితే వారి పిల్లలను స్టేషన్‌కు పిలిపించుకోవడం దారుణమన్నారు. హాస్టళ్లు, ఎస్సీ, ఎస్టీ కాలనీల సమస్యలు, ఎస్టీల్లో విద్యావంతులైన వారికి ఉపాధి లేకపోవడం వంటి విషయాలపై చర్చించారు. ఇతర నాయకులు ప్రస్తావించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులు నష్టపరిహాలపై మాట్లాడారు. ట్రైబల్, షెడ్యూల్ కులాల డెవలప్‌మెంట్ అధికారులు ఏ ఒక్కరూ హాజరు కాకపోవడంతో కమిటీ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఏదిఏమైనా సమావేశంలో వచ్చిన ఎస్సీ, ఎస్టీల భూ, పారిశుధ్యం వంటి సమస్యలకు పరిష్కారం చూపుతారో.. లేదో.. తెలియాల్సి ఉంది.

THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU
EP. 152/2015 IN DISP. NO. 1/2014

Between:
Chalapathi Chitfund (P) Ltd., Anantapuramu.Rep by its Manager / Foreman ...D.HR
AND
Dudekula kullayappa & Others ...J.DRS
J.DR.NO:2: Kandula Madhukar sam S/o. Sam, H/no-3-28, opp. J.NTU. Guest House, Engineering College Road, Anantapuramu.

వేలం ప్రకటన
అర్జీదారుడు తన డిక్రీ మొత్తము రాబట్టుకొను నిమిత్తము 2 వ ప్రతివారికి చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పైన తెల్పిన కోర్టు నందు వేలమునకు తెచ్చియున్నాడు. వేలంలో పాల్గొనదలచినవారు 08-09-2025 వ తేది ఉదయం గంటలకు 10-30 కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొన వచ్చును.

షెడ్యూలు
Open sight situated within the Anantapuramu Municipal Corporation Limits and R.D. & S.R.D. of Anantapuramu and Anantapuramu rural Panchayat area.
Babu Vivaram:Sarkaru Khuski, S.No.433/5, A.C.2.20 paiki Plot No:15 paiki A.C:0.14 ee paiki A.C:0.07 H.S:0.028,Boundaries:East:10 feet Road;South: Survey No.433/6 Jameen of Madanna, West: Plot of Peddineni Venugopal, North-20 feet Road,Measuring: East-84 feet West-84 feet North 36 1/2 feet South - 36 feet
Amin Value Rs. 50,00,000/-
D.Hr,Value Rs: 15,00,000/-
The above Open sight belongs to Jdr No.2 of Mr.K.Madhukar Sam, S/o K.Sam.
(By order of the Court)
B. RAJASEKHAR,
Advocate for D.Hr., Anantapuramu

IN THE COURT OF THE MACT CUM HON'BLE XI ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT, AT :: HYDERABAD
MVOP.No. 89 OF 2025

BETWEEN:
Dabilpuram Pandu and another. ...Petitioners.
AND
C. Padmavathi and others. ...Respondents.
To,
Chilamakuri Padmavathi W/o C.Vijaya Bhaskar, Age: Major, Owner of Good Carrier Vehicle bearing No. AP-39-UF-6234, R/o:H.No. 6-2-494-3, Kovur Nagar, Ananthapur District, Andhra Pradesh State - 515 001. ...Respondent No.1.

Please take notice that the petitioners have filed the above O.P. against you No.1 and other respondents for claiming compensation for the death of Dabilpur Akhil S/o Dabilpur Pandu in the road accident which occurred on 02-11-2024 at about 02:00 hours opposite to Suzuki Showroom, on NH-44 road, Medchal, Cyberabad in the limits of P.S.Medchal, Cyberabad by respondent's No.1 vehicle i.e., Good Carrier Vehicle bearing No. AP-39-UF-6234. The said O.P. is posted to **29.09.2025** at **10.30** AM for your appearance and counter. Kindly make it convenient to be present on the said date before this Hon'ble Court by **10.30** AM in person or through your counsel, failing which the matter will be decided on your obsence. Hence this notice.
//BY ORDER OF THE COURT//
M. VIJAY REDDY
ADVOCATE
2-2-647/A/58, Saibabanagar, Shivam Road, Bagh Amberpet, Hyderabad
Ph: 7673904549 9330489999

కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు చేయరా..?

వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య

ప్రజాశక్తి-కుందుర్పి

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య

'ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.. కుందుర్పి రైతులు ఏం పాపం చేశారు.. కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు..' అంటూ వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య ప్రశ్నించారు. గురువారం మండల పరిధిలోని బెస్తరపల్లి వద్ద చేపట్టిన కాలువ పనులను వైసిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువుల నీరు అందించడంలో ఎమ్మెల్యే ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని నిలదీశారు. వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం నియోజకవర్గానికి నీళ్లు తీసుకెళ్తున్నారుగానీ, ఇక్కడే ఉన్న కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు చేపట్టేందుకు ఎందుకు నిధులు విడుదల చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో సొంత డబ్బులతో బిటిపి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి 114 చెరువులకు నీరందిస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు ఎందుకు ప్రారంభించలేకపోతున్నారో చెప్పాలన్నారు. కేవలం మట్టి అమ్ముకునేందుకు నాలుగైదు టిప్పర్లు మట్టిని తరలించేందుకే పనులు చేస్తున్నారు తప్ప.. రైతులకు నీరు అందించేందుకు కాదని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌కు నీరు తీసుకొచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ హనుమంతురాయుడు, ఎంపిపి కమలా నాగరాజు, సర్పంచులు గంగాధర్, మారుతీశ్వర రామమూర్తి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి సాయిట్రస్టు అంతిమ సంస్కారాలు

ప్రజాశక్తి-అనంతపురం

మృతిచెందిన చిన్నారి

సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం పాపంపల్లికి చెందిన దర్శిని (5)ని రెండు రోజుల క్రితం జ్వరం రావడంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ వైద్యం అందుకుంటూ ఫిట్స్ వచ్చి పరిస్థితి విషమించి మృతిచెందింది. దీంతో వెంటనే ఆసుపత్రి వైద్యులు డిశ్చార్జ్ చేశారు. తర్వాత అభయ హాస్పిటల్ డాక్టర్ నాగభూషణం సాయిట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్‌కు సమాచారం అందించగా వెంటనే చేరుకుని తాము నారాయణ సేవ నిర్వహించే ప్రాంతంలో ఉంచి గంటలోపు ప్రత్యేక వాహన ఏర్పాటు చేసి గుత్తి రోడ్ లోని హరిచంద్ర ఘాట్లో హిందూ సంప్రదాయ పద్ధతిలో ఖననం చేసి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి రుక్మిణి, సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, నాగరాజు, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

కళ్యాణదుర్గం రూరల్ : యూరియాతోపాటు ఎరువులు, క్రిమిసంహారక మందుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు చల్లా కిషోర్ హెచ్చరించారు. గురువారం నిర్వహించిన నియోగదారుల సంఘ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులకు అవసరమయ్యే యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లింగప్రసాద్, ఓబుళరాజు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సెక్రటరీ తిప్పేస్వామి, రోజ్లీ రాజేష్, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన, తదితరుల పాల్గొన్నారు.

రాయితీలను సద్వినియోగం చేసుకోండి

కళ్యాణదుర్గం టౌన్ : ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హార్టికల్చర్ అధికారి కృష్ణతేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26లో ఎంఐడిహెచ్ కింద నేరేడు, ఆర్‌కేవీవై కింద ప్లాస్టిక్ క్రేట్స్‌లకు రాయితీ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. టమోటా అయితే ఒక రైతుకు వంద బాక్సులు, మామిడి రైతుకైతే 250 బాక్సులు, ఒక హెక్టారును పరిగణలోకి తీసుకుని అవకాశం కల్పిస్తామన్నారు. కొనుగోలుచేసిన సామాగ్రికి బిల్లులు అందజేస్తే 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. వీటితోపాటు అనేక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. వీటిరి రైతులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు.

డీఎస్సీ-2025 ఎంపిక జాబితాను బహిర్గతం చేయాలి

అనంతపురం సిటీ : డీఎస్సీ-2005 సెలక్షన్ జాబితా బహిర్గతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో జరిగిన డీఎస్సీ నియామకాల్లో మెరిట్‌లిస్ట్ ఇచ్చాక సెలక్షన్ లిస్ట్ ఇచ్చి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టి నియామకాలు చేపట్టారన్నారు. అయితే ఇప్పుడు అందుకు భిన్నంగా సెలక్షన్ లిస్ట్ ఇవ్వకుండా కేవలం మెరిట్ జాబితా ప్రకారం కాల్ లెటర్ వచ్చిన అభ్యర్థులకు మాత్రమే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలవడంతో అవకతవకలు జరిగాయనే అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో మెరిట్ ఉన్నా కాల్ లెటర్స్ అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున సెలక్షన్ జాబితాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

30న ఉచిత గుండె వైద్యశిబిరం

పామిడి : మండల కేంద్రంలోని శ్రీబాలాజీ క్లినిక్‌లో ఈనెల 30వతేదీన శనివారం ఉచిత గుండె వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ సాయికుల్వంత్, ఫస్ట్ ఎయిడర్ మల్లికార్జున గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురానికి చెందిన మార్క్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేయనున్న వైద్య శిబిరంలో గుండెనొప్పి, ఛాతీనొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్లు తిరగడం, గుండెలో మంట కలగడం, ఛాతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం వంటి వాటికి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంట నమోదు తప్పనిసరి

రాయదుర్గం రూరల్ : ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈపంట నమోదు చేయించుకోవాలని కళ్యాణదుర్గం ఉద్యానవన అధికారి కృష్ణతేజ గురువారం ఒక ప్రకటనలో కోరారు. పంట నమోదు చేయించుకోపోతే ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతారన్నారు. కావున మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని కోరారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

3న జాబ్‌మేళా

రాయదుర్గం రూరల్ : రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వచ్చేనెల 3వతేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ప్రతాపరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ 12 ఎంఎన్‌సి కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరవుతారన్నారు. టెన్త్ క్లాస్, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారు సర్టిఫికెట్స్‌తో ఆరోజు ఉదయం 9 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్..91829 20381ను సంప్రదించాలని కోరారు.

వచ్చేవారంలో 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

శింగనమల : మండల వ్యాప్తంగా సర్పంచులు ఎవరూ అధైర్య పడొద్దని.. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,121 కోట్లు వచ్చేనెల మొదటి వారంలో విడుదలవుతాయని టిడిపి అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే 15 ఆర్థికసంఘం నిధులపై జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కలిశామన్నారు. ఇందుకు వారు స్పందిస్తూ నిధుల విడుదలకు ఆమోదం తెలిపారన్నారు. నిధులు విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానం

శింగనమల : మండల కేంద్రంలోని రామస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ ప్రతిమ వద్ద గురువారం అన్నదానం చేశారు. ముందుగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తర్వాత అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, పాల్గొన్నారు.

వైసిపి జిల్లా కార్యదర్శిగా విష్ణునారాయణ

యల్లనూరు : వైసిపి జిల్లా కార్యదర్శిగా పుట్లూరు మండలం కడవకల్లు గ్రామానికి చెందిన విష్ణునారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా విష్ణునారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు అధినేత జగన్, సహకరించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్ శైలజానాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

నిమజ్జనంలో అప్రమత్తత అవసరం

బుక్కరాయసముద్రం : వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసుకున్న కమిటీల నిర్వాహకులు నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో సూచించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగ జరుపుకోవడం సంతోషకరమన్నారు. అయితే వినాయక ప్రతిమల ఊరేగింపులో కూడా అప్రమత్తమంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లపై ప్రతిమలను తీసుకెళ్లేటప్పుడు విద్యుత్ వైర్లను చూసుకోవాలన్నారు. నీటి వద్దకు పిల్లలను రానీయొద్దన్నారు.

క్రీడాసామగ్రి అందజేత

బెలుగుప్ప : మండల పరిధిలోని కోనంపల్లి పాఠశాల విద్యార్థులకు గురువారం క్రీడాసామగ్రి వితరణ చేశారు. ఈమేరకు దాత స్వరూప తండ్రి రాందాస్‌రెడ్డి క్రీడా సామగ్రిని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌నాయక్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌నాయక్, క్రీడా సామగ్రి దాత స్వరూప తండ్రి రాందాస్‌రెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ వన్నూరుస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ, శివకుమార్, సాయిప్రసాద్, సరస్వతి, బ్రహ్మానందరెడ్డి, చంద్రకళ, జయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నపొలమడలో పోలీసుల తనిఖీలు

తాడిపత్రి రూరల్ : మండల పరిధిలోని చిన్న పొలమడ గ్రామంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా అనుమానితులు, రౌడీ షీటర్లు, గొడవలకు ప్రేరేపించే వారి ఇళ్లు, గడ్డివాముల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని కోరారు.

పైలట్ గ్రామాల ఎంపిక

అనంతపురం : స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నాలుగు గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు డ్వామా పీడీ సలీంబాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కూడేరు మండలం ముద్దలాపురం, పెద్దవడుగూరు మండలం చిన్నవడుగూరు, గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం, పామిడి మండలం నీలూరు గ్రామాలను పైలెట్ గ్రామాలుగా గుర్తించి అంచనాలను తయారు చేయనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పరిశుభ్రతను పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో నూతనంగా మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

అనంతపురం : ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం అనంతపురంలోని స్వగృహంలో పయ్యావుల శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 మంది బాధితులకు సిఎం సహాయ నిధి నుంచి రూ.16,66,313 మంజూరైనట్లు తెలిపారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు తాను పెద్ద కొడుకులా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు సిఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు.

జాతీయ అవార్డు గ్రహీత మోనాలిసాకు సన్మానం

ఉరవకొండ : ఉత్తమ జాతీయ సర్పంచు అవార్డు గ్రహీత వజ్రకరూరు సర్పంచు మోనాలిసాను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల యల్లన్న, దళిత సంఘాల నాయకులు గురువారం వజ్రకరూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పా టీం రాష్ట్ర నాయకులు బంగి ఓబుళపతి, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్, ఎస్సీ, ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు మీనుగ రామాంజనేయులు, వన్నూరుస్వామి, రాజశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించుకోండి

పెద్దపప్పూరు : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ప్రతిమలను ఏర్పాటు చేసుకున్న వారు ప్రశాంతంగా ఉత్సవాలు చేసుకోవాలని సిఐ రామసుబ్బయ్య సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణలో అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా ముందస్తు సమాచారం అధికారులకు తెలియజేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ప్రతిమలను ట్రాక్టర్లలో తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నేరాలు ఘోరాలు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

గుత్తి : మండలంలో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురు తీవ్రంగా గాయపడ్డారు.మార్నేపల్లి క్రాస్ శివారులో 67వ జాతీయ రహదారిపై ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. తాడిపత్రి పట్టణానికి చెందిన రాఘవేంద్ర, భార్య అశ్విని, కుమార్తె కుందనలతో కలిసి గుంతకల్లు పట్టణంలోని బంధువుల ఇంటికి బైక్ లో వెళ్లారు. అక్కడ పని ముగించుకొని తిరిగి తాడిపత్రికి వెళ్తుండగా వేగంగా వెళ్తున్న వారిబైక్ మార్నేపల్లి క్రాస్ వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో రాఘవేంద్ర, అశ్వినిలకు తీవ్ర గాయాలు కాగా కుందనకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అనంతరం వైద్యుల సూచన మేరకు రాఘవేంద్ర. అశ్వినిలను మెరుగైన చికిత్సలకు అనంతపురంకు తీసుకెళ్లారు.అలాగే మండలంలోని బాచుపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఐచర్ వాహనం ఢీకొని ఇద్దరు డ్రైవర్లు గాయపడ్డారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజయ్ లోడుతో హైదరాబాదుకు వెళ్తుండగా లారీ మరమ్మతులకు గురైంది. దీంతో లారీని రోడ్డుకు పక్కన అపుకొని అజయ్ మరమ్మతులు చేసుకుంటున్నాడు. అయితే బెంగళూరు నుంచి హైదరాబాదుకు లోడుతో వెళ్తున్న లారీ ఎదురుగా వెళ్తున్న లారీని ఏడమ వైపు నుంచి ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన ఐచర్ వాహనం ఢీకొంది.ప్రమాదంలో తమిళనాడుకు చెందిన ఐచర్ డ్రైవర్ కుమరేష్ మురుగన్, ముందు లారీని ఆపి మరమ్మతులు చేసుకుంటున్న డ్రైవర్ అజయ్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన ఇద్దరిని హైవే అంబులెన్స్ వాహనంలో వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు తీవ్రంగా గాయపడిన ఇద్దరిని మెరుగైన చికిత్సలకు అనంతపురంకు తీసుకెళ్లారు. రెండు ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జూదరుల అరెస్టు

పెద్దవడుగూరు : మండలంలోని తెలికి గ్రామంలో బుదవారం పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడిచేసి 8మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామానికి చెందిన షేక్షా అనే వ్యక్తి ఇంటి ముందు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేసి నిందితులను అదుపులోకి తీసుకోవడంతోపాటు రూ.34,300 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కాపర్ వైరు చోరీ

బెలుగుప్ప : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని దుండగులు పగులగొట్టి అందులోని కాపర్‌వైరును ఎత్తుకెళ్లిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో రైతు దొడగట్ట కృష్ణప్ప తోటలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పగులగొట్టి కాపర్‌వైరును చోరీ చేశారు. ఉదయం వచ్చిన రైతు కృష్ణప్ప గమణించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

టిప్పర్ బోల్తా...

తాడపత్రి రూరల్ : రూరల్ మండలం పరిధిలోని ఇగుడూరు-సీతారామపురం గ్రామాల మధ్య గురువారం ప్రమాదం తప్పింది. గుత్తి- తాడిపత్రి జాతీయ రహదారిపై వెళ్తున్న ఇసుక టిప్పర్ అదుపు తప్పి కల్వర్టులోకి దూసుకెళ్లింది. యాడికి మండలం గుడిపాడుకు చెందిన టిప్పర్ యజమానే వాహనం నడుపుతుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలైనట్లు తెలిపారు.